1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-తిర్యాణి

మండలంలోని మాణిక్యపూర్ కేజీబీవీ పాఠశాలలో గురువారం అమ్మ శ్రీకాంత్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి స్వప్న మాట్లాడుతూ విద్యార్థులకు ట్రస్టు ద్వారా ప్రోత్సాహం అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గత సంవత్సరం కూడా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించామని, అందులో విద్యార్థులు ఉత్తీర్ణులవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



బీసీ పోరాట సమితి హర్షం

జన్నారం : బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడంపై బీసీ కులాల ఉద్యమ పోరాట సమితి నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొడూరి చంద్రయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీ సంఘాలు చేస్తున్న పోరాటం ఫలించిందన్నారు. బీసీ బిల్లును ఆమోదించడంతో సీఎం రేవంత్‌రెడ్డికి, మద్దతిచ్చిన ప్రతిపక్ష నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఉద్యమ పోరాట సమితి జిల్లా నాయకులు కడార్ల నర్సయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ, గంగాధర్, అశోక్, రాగుల శంకర్, మూల భాస్కర్, ఐలవేని రవి, పురుషోత్తం, శ్రీనివాస్, శ్రీనివాసగౌడ్, నాగేందర్, రమణ, వెంకటేశ్, మధు పాల్గొన్నారు.



పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



నవతెలంగాణ-కాగజ్‌నగర్

నేటి నుండి ప్రారంభం కాబోయే పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు కాగజ్‌నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్ పట్టణంతో పాటు మండలంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షలకు మండలంలో రెండు, పట్టణంలో ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విద్యాసంవత్సరం పదో తరగతి పరీక్షలకు మండలం, పట్టణంతో కలిపి 1,655 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, ఇందులో 907 మంది బాలురు. 748 మంది బాలికలు ఉన్నట్లు తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 9-30 నుండి 12-30 వరకు పరీక్షలు కొనసాగుతాయని, విద్యార్థులను ఉదయం 8-30 నిమిషాల నుండే పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తారని తెలిపారు. నిర్ణీత సమయం ముగిసిన ఐదు నిమిషాల వరకు అంటే 9-35 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతిస్తారని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు, విద్యార్థులకు డెస్క్ బెంచీలు, మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు అనుకూల వాతావరణం ఏర్పాటు చేశామని, ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

పేదల కోసమే సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-జన్నారం

పేదల కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టివ్వడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో 126 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, పేదోడి కండ్లలో ఆనందం నింపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముజాఫర్, మాణిక్యం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ ఛైర్మన్ పసిఉల్లా, నాయకులు గుర్రం మోహన్‌రెడ్డి, ఏనుగు సుభాష్‌రెడ్డి, రాజశేఖర్, నందునాయక్, మాజీ ఎంపీపీ శంకరయ్య పాల్గొన్నారు.

వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు మద్దతు తెలపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆరు నెలల వ్యవధిలోనే ఎన్నికలు నిర్వహించడం కారణంగా ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ప్రతి ఒక్కరు వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు మద్దతు తెలిపాలని కోరారు. నలంద కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వన్ నేషన వన్ ఎలక్షన్ వికసిత్ భారత్‌పై రెండు రోజుల అభిప్రాయాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మూడు నిమిషాల పాటు ప్రసంగించారు. ఇక్కడ ఎంపికైన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నారు. తొలిరోజు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించాలనే ఉద్దేశంతో పీఎం నరేంద్రమోదీ కొత్త చట్టాల అమలుకు వారిని భాగస్వాములు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే వారి నుంచే వన్ నేషన్ వన్ ఎలక్షన్ నిర్వహించాలనే ఆలోచన చేశారన్నారు. ఒకేసారి అన్ని ఎన్నికలు నిర్వహిస్తే సమయంతో పాటు కోట్ల ప్రజల ధనం వృథా కాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకే అధికారి సుశీల్ భడ్, కళాశాల ప్రిన్సిపల్ పున్నారావ్, వైస్ ప్రిన్సిపాల్ విజయ్‌గోపాల్, విశ్రాంత అధ్యాపకులు విజయ్‌బాబు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధికి దరఖాస్తుల స్వీకరణ

నస్పూర్ : రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి జిల్లాలోని ఎస్‌సి విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి పోటు రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక సాయం కోసం ఏదేని 4 సంవత్సరాల డిగ్రీ చదివి, చివరి సంవత్సరం చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా తదితర దేశాలలో ఉన్నత చదువులు చదివేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మే 19గా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



తుమ్మిడిహేటి ప్రాజెక్టు నిర్మాణ స్థలం



చనాక- కోర్ట బ్యారేజీ

నిధులొచ్చేనా..నీళ్లు పారేనా..?

- ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు నిధులు కేటాయింపు
- విడుదల కావడంలో జాప్యం కారణంగా ఇబ్బందులు
- గతేడాది నిధులు కలెక్టర్ ఖాతాలోనే మూలుగుతున్న వైనం
- తాజా బడ్జెట్‌లోనూ కేటాయింపులు చేసిన సర్కారు
- భూసేకరణ, కాల్వల నిర్మాణంతో పంటలకు సాగునీరు

ప్రతి ఏటా బడ్జెట్‌లో ఆయా రంగాలకు ప్రభుత్వాలు నిధులు కేటాయించడం సహజం. కానీ వాటిని విడుదల చేసి అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం కీలకం. అనేక సందర్భాల్లో వివిధ రంగాలకు నిధులు కేటాయిస్తున్నా ఖర్చు చేయకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయి. ఏండ్లు గడుస్తున్నా అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో పలు సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపు చేసింది. కాల్వల కోసం భూసేకరణ, ఆధునీకరణ, పనులు కాల్వల్లో పూడిక తీత, మరమ్మతులు, సాంకేతిక పనులు తదితర వాటికి వీటిని కేటాయించింది. కానీ వీటిని సకాలంలో విడుదల చేస్తేనే ఫలితం ఉంటుంది. గతేడాది కొన్ని ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు ఇప్పటికీ విడుదల కాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. ప్రస్తుతం కేటాయించిన నిధులను సకాలంలో విడుదల చేస్తే పనులు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. తద్వారా రైతులకు సాగునీటిని త్వరితంగా అందించేందుకు అవకాశం ఉంటుంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం సాగునీటి రంగానికి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. రాష్ట్రంలో రూ.23,373కోట్లు కేటాయించగా.. ఇందులో ఉమ్మడి జిల్లాలోనూ జలాశయాలకు సైతం వెచ్చించింది. ఈ నిధులతో ఆయా ప్రాజెక్టుల పనులు ప్రారంభించడం.. ఇప్పటికే పూర్తయిన వాటిని ఆధునీకరించడం, వివిధ రకాల మరమ్మతులు, కాల్వల పూడిక తీత తదితర పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. తాజాగా తుమ్మిడిహేటి ప్రాజెక్టు కోసం రూ.32కోట్లు కేటాయించింది. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఇక్కడ్నుంచి తరలించి కాళేశ్వరంకు మార్చగా.. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహేటీ వద్దనే ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకుంది. ప్రస్తుతం నిధులు కేటాయించడం ద్వారా పనులు ప్రారంభించేందుకు అవకాశం లభించింది. మరోపక్క అసంపూర్తిగా వదిలేసిన జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు కోసం రూ.10.70కోట్లు కేటాయించడంతో పనులు పున ప్రారంభించేందుకు ఆస్కారం కనిపిస్తోంది. వీటితో పాటు సాత్నాలకు రూ.8కోట్లు, మత్తడివాగుకు రూ.3కోట్లు కేటాయించడం ద్వారా కాల్వల ఆధునీకరణ పనులకు దోహదం చేయనుంది.

చనాక- కోర్టకు నిధులు..!

తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దున ఆదిలాబాద్ జిల్లాలో గత ప్రభుత్వం చనాక-కోర్ట బ్యారేజీని నిర్మించింది. ప్రాజెక్టుతో పాటు ప్రధాన కాల్వల నిర్మాణాన్ని పూర్తిచేసింది. కానీ డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం చేపట్టకపోవడంతో పంటలకు సాగునీరందడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కిందటేడాది బడ్జెట్‌లో కాల్వల కోసం రూ.150కోట్లు కేటాయించింది. కానీ రూ.72కోట్లు మాత్రమే విడుదల చేసింది. ప్రస్తుతం ఈ నిధులు జిల్లా కలెక్టర్ ఖాతాలోనే మూలుగుతున్నాయి. ప్రభుత్వం వీటికి క్లియరెన్సు ఇవ్వకపోవడంతో ఖర్చు చేయలేని పరిస్థితి ఉంది. ఈ నెల 31తేదీ వరకు ప్రభుత్వం ఈ నిధులకు క్లియరెన్సు ఇస్తే అధికారులు భూసేకరణ ప్రారంభించేందుకు అవకాశం ఉంటుంది. తాజాగా ఈ బడ్జెట్‌లోనూ ప్రభుత్వం రూ.180కోట్లు కేటాయించింది. వీటిని సకాలంలో విడుదల చేస్తే భూసేకరణ పూర్తిచేయడంతో పాటు పనులు ప్రారంభించేందుకు ఆస్కారం ఉంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. మరోపక్క సాత్నాలకు రూ.8.52కోట్లు కేటాయించడం ద్వారా మరమ్మతులు చేపట్టేందుకు అవకాశం ఉంది. మత్తడివాగుకు కేటాయించిన రూ.3కోట్లతో కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు శ్రీపాద ఎల్లంపల్లికి రూ.350కోట్లు, స్వర్ణ ప్రాజెక్టుకు రూ.71లక్షలు, నీల్వాయికి రూ.13కోట్లు కేటాయించడం ద్వారా ప్రయోజనం చేకూరనుంది.

ఆ ప్రాజెక్టుల సర్వేకు మోక్షం..!

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుప్టి, పులిమడుగు, త్రివేణి సంగమం ప్రాజెక్టులను నిర్మిస్తామని హామీనిచ్చింది. కుప్టి ప్రాజెక్టును గత ప్రభుత్వమే నిర్మించాలని భావించినా కార్యరూపం దాల్చలేదు. తాజాగా కాంగ్రెస్ సర్కారు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి సర్వే కోసం రూ.50లక్షలు కేటాయించింది. వీటితో పాటు పులిమడుగు, త్రివేణి సంగమం ప్రాజెక్టులు సైతం నిర్మిస్తామని గతంలో పాదయాత్ర సమయంలో డిప్యూటీ సీఎం హామీనిచ్చారు. ఈ మేరకు వీటికి సైతం సర్వే కోసం చెరో రూ.50లక్షల చొప్పున కేటాయించడంతో ప్రాజెక్టుల నిర్మాణానికి ముందడుగు పడనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విడుదల చేస్తేనే ప్రయోజనం..!

ప్రభుత్వాలు బడ్జెట్‌లో ఆయా పథకాలు, ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం సాధారణ విషయమే. కానీ కేటాయింపులు చేసినంతగా డబ్బులు విడుదల చేయడం లేదు. ఒకవేళ వాటిని విడుదల చేసినా ఆర్థికశాఖ అనుమతించాల్సి ఉంటుంది. ఇలా వివిధ కారణాలతో నిధులు విడుదల కావడంలో జాప్యం చోటుచేసుకుండటంతో ప్రాజెక్టులు పురోగతి సాధించడం లేదు. ఫలితంగా ప్రాజెక్టులు నిర్మించినా కాల్వలు లేకపోతే ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదు. రైతులకు సాగునీరందించడం గగనంగా మారుతోంది. ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులకే పరిమితం కాకుండా వాటిని సకాలంలో విడుదల చేస్తేనే పనులు ప్రారంభించేందుకు ఆస్కారం ఉంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-మంచిర్యాల

ఎస్‌సి వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ గురువారం పట్టణంలోని అంబేదర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంపిణీ చేసి, టపాకాయలు పేల్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి, బిసి నాయకులు, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జైపూర్ : 42 శాతం బీసీ రిజర్వేషన్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై హర్షం వ్యక్తం చేస్తూ భీమారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు, రాజీవ్ యువ వికాసం పథకానికి తీర్మానం చేసి ఆమోదం తెలిపినందుకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీకృష్ణ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోటు భాస్కర్‌రెడ్డి, కొక్కుల నరేష్, ఆవిడపు రవి, కేశవేణి సత్యనారాయణ, వేముల అరుణ్, మహిళా కార్యకర్తలు చిలకాని మణిమాల, బండి లక్ష్మి, బండి మంగ పాల్గొన్నారు.



మంచిర్యాల

బజార్‌హత్నూర్ : బీసీ సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కోసం బీసీ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లెపూల నర్సయ్య, మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజు యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, శివయ్య, పాషపు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్, పాషాబాయ్, రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ బత్తుల, గాజుల పోతన్న, అబూద్, కుర్మే మహేందర్, రమేష్, గొల్లనాగు రమేష్, కల్లెం విఠల్, బత్తిని కిషన్ పాల్గొన్నారు.



జైపూర్



బజార్‌హత్నూర్

సిర్పూరు కాంగ్రెస్ ఇన్‌చార్జిపై డీసీసీ అధ్యక్షుని ఫిర్యాదు

- పార్టీ నుండి తొలగించాలని క్రమశిక్షణా సంఘానికి లేఖ

నవతెలంగాణ-కాగజ్‌నగర్


DISTRICT CONGRESS COMMITTEE

సిర్పూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కొన్ని నెలలుగా విభేదాలు పొడసూపుతున్న విషయం తెలిసిందే. ఈ విభేదాలకు ప్రధాన కారణం నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాసే కారణమని, అతన్ని పార్టీ నుండి తొలగించాలని కోరుతూ పార్టీ క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డికి బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె విశ్వప్రసాద్‌రావు లేఖ రాశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీలో ఉన్న రావి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, అతనికి పార్టీ టిక్కెట్ ఇచ్చి సముచిత గౌరవం కల్పిస్తే ఆ ఎన్నికలలో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అతి తక్కువ ఓట్లు (8,427) సాధించాడని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగినా ఇక్కడ మాత్రం ఇంతటి గడ్డు పరిస్థితి ఎదుర్కోవడానికి కారణం రావి శ్రీనివాస్ ఒంటెద్దు పోకడలు, పూర్వ కాంగ్రెస్ పార్టీ నాయకులను పట్టించుకోకపోవడమేనని అన్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో పాల్గొనకపోవడం, పాల్గొన్నా ఆ సమావేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలు చేయడంతో ప్రజలలో పార్టీ గౌరవం కోల్పోతోందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆదివాసీ మహిళా మంత్రి సీతక్కపై కూడా పలు ఆరోపణలు చేస్తూ ఆ మంత్రి వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చే విధంగా మీడియాతో మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రావి శ్రీనివాస్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకొని పార్టీ నుండి తొలగించాలని ఆయన లేఖలో పేర్కొన్నారు.

తెలంగాణ బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికులకు అన్యాయం



లక్షెట్టిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి నిధులను కేటాయించకపోవడం అన్యాయమని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం నిధితోపాటు గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ బడ్జెట్‌లో మాత్రం ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. గల్ఫ్ దేశాల్లో వేలాది మంది కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని తెపారు. వారి సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి, అవసరమైన నిధులను కేటాయించాలని కోరారు. గల్ఫ్ దేశాల్లో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినందుకు గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి స్వాగతం పలికిందని, కానీ 2023 డిసెంబర్ తర్వాత మరణించిన కుటుంబాలకు మాత్రమే పరిమితం చేయడం అన్యాయమని వాపోయారు. ప్రభుత్వం వెంటనే పున:పరిశీలించి గల్ఫ్ కార్మికుల హక్కులను పరిరక్షించేలా తగిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితితో కలిసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్

నవతెలంగాణ- కాసిపేట

కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైందని అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా వయోజన విద్య, సఖీ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల ముగింపు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని, దేశం ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఆర్మీ, నేవి, ఎయిర్‌ఫోర్స్ తదితర రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. ప్రతి రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ సాధిస్తున్న విజయాలకు గుర్తింపునిచ్చి మరింత ప్రోత్సాహించాలన్నారు. ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. మండలాన్ని 100 రోజుల్లో వంద శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బండ శాంకరి, డీఆర్పీలు సుమన్, అశోక్‌రావు, అక్షర వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.



పొన్కల్ వారసంత వేలంపాట వాయిదా

జన్నారం : పొన్కల్ గ్రామపంచాయతీలో గురువారం దిన, వార సంతలకు వేలం వేశామని ఈవో రాహుల్ తెలిపారు. వేలంలో దిన సంతను బోయిని రాజన్న రూ.395000 కైవసం చేసుకున్నాడు. వార సంతకు వేలం పాట రానందున తిరిగి 22న శనివారం రోజు నిర్వహిస్తామన్నారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు 22న 8 గంటల నుండి 10 గంటల వరకు గ్రామపంచాయతీలో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమర్ షరీఫ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పసిఉల్లా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండలంలోని నిపాని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మల్యాల స్వామి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు నాగయ్య, సంజీవ్‌రెడ్డి, గోవర్ధన్ యాదవ్, అనిల్, లస్మన్న, మహేందర్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-తలమడుగు

ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో మండలంలోని రుయ్యాడి గ్రామంలో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తోట వెంకటేష్, బూత్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, ఆశన్న యాదవ్, ముడుపు కేదారేశ్వర రెడ్డి, నిమ్మల సుదర్శన్‌రెడ్డి, షేక్ అబ్దుల్లా, గంగాధర్, పిడుగు అభిరామిరెడ్డి, జనక్, పల్లవి, మాడూరి రమాకాంత్, మగ్గిడి ప్రకాష్, గోక ప్రకాష్‌రెడ్డి, రమేష్, సంతోష్, గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

• కలెక్టర్ అభిలాష అభినవ్



మహిళ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-నిర్మల్

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారులకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మహిళలు నేడు తమ స్వయం కృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమన్నారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డీఆర్డీఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ, ఇతర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడంతో నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లీ విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్‌ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళలతో కలిసి కేక్‌ను కోసి మహిళలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డీఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

పదో తరగతి పరీక్షల ఏర్పాట్లపై రాష్ట్ర విద్యాశాఖ నుంచి పరీక్షల పరిశీలకుడిగా నియమించబడ్డ టి.శ్రీనివాస్, పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్‌తో కలిసి గురువారం నిర్మల్‌లోని చాణక్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సీఎస్, డీఓలతో మాట్లాడారు. గదులన్నీ తిరిగి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కేంద్రంలో కేటాయించబడిన 280 మంది విద్యార్థులకు 13 మంది ఇన్విజిలేటర్‌లు విధులు నిర్వర్తిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని, కేంద్రంలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇన్విజిలేటర్ లు తప్పకుండా ఐడి కార్డ్స్ ధరించాలని, సెల్ఫోన్లు తీసుకురావద్దని, ఇతరులు ఎవరికి ప్రవేశం కల్పించవద్దని సూచించారు. ఇన్విజిలేటర్‌లు ఓఎంఆర్ షీట్‌ను జాగ్రత్తగా చెక్ చేసుకొని, సరైన విద్యార్థులను గుర్తించి, ఎవరి ఓఎంఆర్ వారికి ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రం ముఖ్య పర్యవేక్షకుడు డి. మోహన్‌రావు, శాఖ అధికారి మునీందర్ రాజు, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

• ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్



నవతెలంగాణ-నిర్మల్

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ ప్రాధాన్యత ఇస్తూ, కేటాయించిన బడ్జెట్ పట్ల ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పూర్తిగా విద్యారంగాన్ని విస్మరిస్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపిస్తుందని అన్నారు. రోజురోజుకు విద్యారంగం పూర్తిగా సమస్యలతో సతమతమవుతున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ఈ బడ్జెట్ పెట్టడం జరిగిందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేవలం విద్యారంగానికి కేటాయించింది రూ.23,108 కోట్లు మాత్రమే అన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో దాదాపు రూ.8,000 కోట్లకు పైగా స్కాలర్‌షిప్‌లు, రియంబర్స్‌మెంటు విద్యార్థులకు రావాల్సి ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కనిపిస్తుందని అన్నారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ రోజురోజుకు పెరిగిపోయి చాలామంది విద్యార్థులు అస్తవ్యస్తకు గురై చనిపోతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో చాలా ఘటనలు చూస్తున్నామని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్ల అద్దె భవనాలలో కొనసాగుతూ అరకుల వసతులతో కనీస మూత్రశాలలు, మరుగుదొడ్లు సరిగా లేని పరిస్థితి ఉందన్నారు. పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో సరియైన అధ్యాపకులు, ప్రయోగశాలలు లేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందన్నారు. వీటన్నిటిని పట్టించుకోకుండా విద్యారంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుప్పట్లో పెట్టుకొని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుందని విమర్శించారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో చదువుకొని ఈరోజు బీసీ సంక్షేమ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సమావేశాల్లో కనీసం సంక్షేమ హాస్టళ్లపైన మాట్లాడిన పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్‌లు అన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నా కానీ ఈరోజు సంక్షేమ మంత్రి పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు.

అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు కనీసం విద్యార్థుల సమస్యల పైన మాట్లాడిన పరిస్థితి కనబడలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఎమ్మెల్యేల, మంత్రుల కార్యాలయాలు, సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దిగంబర్, జిల్లా నాయకులు రాహుల్, కార్తీక్, వినయ్, రవి కుమార్, చౌదరి పాల్గొన్నారు.

కవిత ఉద్యమంతోనే బీసీ బిల్లు ఆమోదం



నవతెలంగాణ-ఉట్నూర్

తెలంగాణ రాష్ట్ర బీసీ బిల్లు కొరకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ ఉద్యమాన్ని మరింత ముందుకు సాగించడంతో ఎట్టకేలకు ప్రభుత్వం గద్దె దిగి వచ్చి బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిందని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కల్వకుంట్ల కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి,బిసి సంఘాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ధరణి రాజేష్ మాట్లాడుతూ వెనుకబడిన బీసీలకు న్యాయం జరగాలని వారి వెంట ఉంటూ కల్వకుంట్ల కవిత ఉద్యమాన్ని నడిపిస్తూ ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ బిల్లును ఆమోదంచే వరకు నడిపించారని, కవిత చేసిన కృషి ఫలితంగానే ప్రభుత్వం మేలుకొని అసెంబ్లీలో బిసి బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. ఏ కులాలకైనా న్యాయం జరగాలంటే వారి పక్షాన నిలబడి పోరాటాలు చేయాలన్న కేవలం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుట మహేందర్, క్రాంతి కుమార్, బాబా శ్యామ్ టైగర్, కుర్సెంగా భూమన్న, కోలా సత్తన్న, సాజిద్, పొన్నం సాయి కుమార్, కొల్లిపాక సుమన్, సూర్య భాను యాదవ్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. గురువారం నిర్మల్ రూరల్ మండలం అక్కాపూర్ గ్రామం ద్వారక నగర్‌లో రూ. 75 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్లు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావును, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమ భీమ్‌రెడ్డిని, మాజీ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డిని కాలనీవాసులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమభీంరెడ్డి, మాజీ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, ద్వారకనగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజన్న, ఉపాధ్యక్షులు భీమ్ సింగ్, రాజలింగం, రామకృష్ణ, గబ్బర్ సింగ్, పోశెట్టి, మౌలానా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలి

• మానసిక వైద్యుడు డాక్టర్ ఓం ప్రకాష్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదో తరగతి వార్షిక పరీక్షలు ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రణాళిక ప్రకారం చదవాలని మానసిక వైద్యుడు డాక్టర్ ఓం ప్రకాష్ సూచించారు. పరీక్షలంటే సాధారణంగా విద్యార్థుల్లో భయం అనేది ఉంటుంది. దాన్ని తొలగించేలా విద్యార్థులు ప్రశాంతంగా ఉండాలి. పరీక్షల సమయం దగ్గరపడుతున్న కొద్ది వారిలో భయం మరింత పెరుగుతుంది. ఎక్కడ తాము ఫెయిల్ అవుతామోననే భయందోళనలో ఉన్నారు. అయితే ఇప్పటికే ఆయా పాఠశాలల్లో పూర్వ విద్యార్థులు, ప్రభుత్వం, కలెక్టర్ రాజర్షిషా విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులను తీసుకున్నారు. ఉన్నత విద్యలో పదో తరగతి ఎంతో కీలకమని, తల్లిదండ్రులు తమపై పెట్టిన నమ్మకం ఎక్కడ పోతుందోనని విద్యార్థులు ఒత్తిడి లోనవుతున్నారు. అయితే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా నిత్యం సాధన చేస్తు, పరీక్షలను ప్రశాతంగా రాయాలని, మానసిక వైద్యుడు డాక్టర్ ఓం ప్రకాష్ తెలిపారు. ఉదయం సాయంత్రం పూట ప్రశ్నాలను సబ్జెక్టుల వారీగా రివిజన్ చేసుకోవాలన్నారు. ఎండ కాలం దృష్ట్యా ఎక్కువగా పండ్ల రసం తీసుకోవాలన్నారు. సమయనుసారంగా భోజనం చేయాలన్నారు. ఎవరు కూడా విద్యార్థులను ఫెయిల్ చేయాలని అనుకోరని, విద్యార్థులు వారికే వారికే ఫెయిల్ అవుతామన్న మానసిక ఆందోళనలో ఉంటారన్నారు. ఎలాంటి ఒత్తిడి, భయం లేకుండా పరీక్షలను బాగారాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.

మాదక ద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నిజామాబాద్ నుంచి యాంటీ డ్రగ్ స్క్వాడ్ డీఎస్పీ సోమనాథం గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతీక్ బేగంతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ అనిత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కల్యాణలక్ష్మీ పథకం : అనిల్ జాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నవతెలంగాణ-తలమడుగు

పేదలకు అండగా కల్యాణలక్ష్మీ పథకం ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు ఒక్కొక్కరికి రూ.లక్ష 16 వేల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీఓ శేఖర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, కాటిపెల్లి శ్రీనివాసరెడ్డి, గంగాధర్, రమాకాంత్, రాజేశ్వర్, సుదర్శన్‌రెడ్డి, రమేష్, అభిరామ్‌రెడ్డి, ఆసం రవి, రాంకిసాన్, ప్రకాష్‌రెడ్డి, పల్లవి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై మండిపడ్డ నాయకులు...

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ రైతు వేదిక భవనంలో నిర్వహించగా కూర్చోవడానికి సరిపడా కుర్చీలు కూడా లేకపోవడంతో వచ్చిన నాయకులు పత్రికా విలేకరులు నిలబడటంతో ఆ పార్టీ నాయకులు కనీసం కుర్చీలు కూడా సరిగా ఏర్పాటు చేయలేదని తహసీల్దార్‌పై మండిపడ్డారు. తహసీల్దార్ కుర్చీలు తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో తహసీల్దారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు నాయకులు ఆరోపించారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు అన్నారు. గురువారం మామడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మండలాధ్యక్షులు భుజంగ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో 42శాతం బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చేవేళ్ల డిక్లరేషన్‌లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్దత, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు లింగారెడ్డి, ప్రొద్దుటూరు రమణారెడ్డి, పడాల శ్రీనివాస్, బాపయ్య, మొహమ్మద్ రఫీ, నల్ల లింగారెడ్డి, మోతే ఆశన్న, మోతే రాజన్న, అంబటి సాయిరాం, మంగు లింగన్న, తిరుమల్, ప్రశాంత్, శ్రీనివాస్ గౌడ్, సామ వికాస్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

నవతెలంగాణ-నేరడిగొండ



రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రతలు పాటించాలని అన్నారు. అంతేకాకుండా ఆటోలో ఎంతవరకు ప్యాసింజర్‌ని తీసుకెళ్లాలో అంతవరకే తీసుకెళ్లాలని, అంతకుమించి పాసింజర్‌ని తీసుకెళ్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆటోకు సంబంధించిన ఆర్సి గాని, పేపర్స్ గాని, లైసెన్స్ గాని అన్ని సరిగా ఉండేలా ఉంచుకోవాలన్నారు. ఆటోని ఎక్కడపడితే అక్కడ పార్కు చేయకూడదని అన్నారు. ఇదివరకు చూస్తూ ఉన్నామని ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని నియమ నిబంధనలతో ఆటో నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

స్పందించి నాళాను శుభ్రం చేయించారు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని భాగ్యనగర్, తాటిగూడ కాలనీ మధ్యలో ఉన్న గల పెద్ద నాళాలో గత 7, 8 నెలల నుంచి మురుగు నీరు, చెత్త ఆగి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై 24వ వార్డు తాటిగూడ కాంగ్రెస్ అధ్యక్షులు మానే శంకర్, కాలనీ సభ్యులు జవాన్ మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఆయన స్పందించి, మున్సిపల్ సిబ్బందిని పంపించి, నాళాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈద్గాను సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ పట్టణంలోని ప్రసిద్ధ ఈద్గా దగ్గర జరుగుతున్న పనులను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా నిర్వహించే ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనల ఏర్పాట్లను కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఇబ్బంది కలగకుండా పరిశుభ్రత, సీటింగ్ ఏర్పాట్లు, టెంట్లు, తాగునీరు, ఇతర అంశాలలో వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, ఈఈ హరిభువన్, ఏఈ వినయ్, జామ మస్జిద్ కమిటీ పదాధికారులు, సభ్యులు ఉన్నారు.

కల్యాణలక్ష్మిలో ప్రభుత్వ హామీ నెరవేర్చాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



గతంలో తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకంలో ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తిర్యాణి మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం కుంటుపడిందన్నారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేరుస్తూ కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గందం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు

నవతెలంగాణ-రెబ్బెన



సింగరేణి ఉద్యోగులకు నివాస క్వార్టర్‌ల కేటాయింపు కోసం నిర్వహించే కౌన్సెలింగ్ పారదర్శకంగా సాగుతుందని బెల్లంపల్లి ఏరియా ఎస్ఓటూ జీఎం కె.రాజమల్లు అన్నారు. గురువారం గోలేటిలోని జీఎం కార్యాలయంలో ఉద్యోగులకు నివాస క్వార్టర్‌లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సెలింగ్ ద్వారా కేటాయించిన క్వార్టర్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్వార్టర్‌లను ఇతరులకు అద్దెకు ఇచినట్లు యాజమాన్యం దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగుల నివాస సముదాయాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఈఈ(సివిల్) రాజేంద్రపసాద్, సీనియర్ పర్సనల్ అధికారి ఎం.శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సాయి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

- హాజరుకానున్న 6421 మంది విద్యార్థులు
- జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ఏడు పేపర్లకు బుక్లెట్ పద్ధతిన పరీక్షల నిర్వహణ



కెరమెరి : కేంద్రంలో పరీక్ష ఏర్పాట్లు చేస్తున్న ఉపాధ్యాయులు, అధికారులు

నవతెలంగాణ-కెరమెరి

పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యార్థులు కలిపి 6421 మంది ఉండగా వారికి 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో మాదిరిగా ఏడు పేపర్లు పరీక్ష రాయాల్సి ఉండగా ప్రత్యేకంగా సైన్స్‌లో రెండు పేపర్లు పార్ట్ వన్, పార్ట్ 2 ఫిజికల్ సైన్స్ ఉన్నాయి. 24 పేజీల బుక్లెట్ పద్ధతిన పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష కేంద్రానికి గంట ముందుగానే చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగనుంది. ఐదు నిమిషాలు ఆలస్యమైన విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించనున్నారు.

6421 మంది విద్యార్థులు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో నుంచి మొత్తం 6421 మంది పరీక్షకు హాజరుకానుండగా వారిలో 2894 మంది బాలురు, 3527 మంది బాలికలు పరీక్షలు రాయనున్నారు. ఇప్పటికే పోలీస్ స్టేషన్లకు ప్రశ్న పత్రాలు చేరుకోగా బార్కోడింగ్ పద్ధతిలో పరీక్షలున్నందున ముందుగా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాల్సి ఉంది. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ డీవీ శ్రీనివాస్ తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదేశాలు జారీ చేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండనున్నారు.

అధికారుల నియామకం

పరీక్షల నిర్వహణకు సంబంధించిన అధికారులు, సిబ్బందిని కలెక్టర్ నియమించారు. ఇన్విజిలేటర్లతో పాటు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేయగా పోలీస్ స్టేషన్లకు దూరంగా ఉన్న మోడీ, మహాగావ్, గంగాపూర్ పరీక్ష కేంద్రాలకు కస్టోడియంలను ఏర్పాటు చేశారు.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తైనట్లు పరీక్షల సూపరింటెండెంట్ ప్రసాద్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో మొత్తం 148 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు, బాలురు 74, బాలికలు 74 మంది పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ డాక్టర్ సునీత తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కేజీబీవీ విద్యాలయాల్లో 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బెజ్జూర్ హై స్కూల్ సెంటర్‌లో 146 మంది, కేజీబీవీలో 130 మంది మొత్తం విద్యార్థులు 276 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సిర్పూర్(టి) : నేటి నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి వేణుగోపాల్ తెలిపారు. మండలంలో జడ్పీఎస్ఎస్, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల, బాలుర గురుకుల విద్యాలయం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 635 మంది పరీక్షలు రాయనున్నారని ఇందులో బాలురు 265 మంది, బాలికలు 370 మంది ఉన్నారన్నారు.

కౌటాల : నేటి నుంచి పది వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నట్లు మండల విద్యాధికారి గావుడే హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండు సెంటర్లను ప్రభుత్వం కేటాయించిందని, ఒక్కొక్క సెంటర్‌లో 160 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇద్దరు సీఎస్‌లు, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్లు 20 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల వద్ద ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

స్పష్టమైన ఓటర్ జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ లోకేశ్వరరావుతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 19 నాటికి ఆన్‌లైన్‌లో సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో 6, 7, 8 ఫారం 5481 దరఖాస్తులు వచ్చాయన్నారు. 4559 దరఖాస్తులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వివరాలు సరిగ్గా లేని 369 తిరస్కరించినట్లు పేర్కొన్నారు. 553 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో సలహాలు, సూచనలు అందించాలన్నారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను అందించాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులకు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సుందిల్ల రమేష్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయం వరిస్తుందని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ధేశించుకొని దానికనుగుణంగా ప్రణాళికతో సాగాలన్నారు. బాల్య వివాహాలు చేసుకోకూడదని, స్వీయ నియంత్రణను పాటిస్తూ ఒత్తిడిని జయించవచ్చన్నారు. పరీక్షలంటే భయపడవద్దని, ఒత్తిడి లేకుండా పరీక్షలను రాయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

టీజీబీ ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన



నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్(టీజీబీ) ఆధ్వర్యంలో గురువారం రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ జాడి కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధికి బ్యాంకు అందించే రుణాల ప్రాముఖ్యతను వివరించారు. బ్యాంకు ద్వారా గృహ రుణాలు, రైతు నేస్తం, వాహన, వ్యాపార, బంగారంపై రుణాలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతులు, వ్యాపారవేత్తలు, చిన్న తరహా వ్యాపారులు ఈ రుణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనంగా బ్యాంకు రుణ విధానాలు, వడ్డీ రేట్లు, మార్జిన్ డబ్బు వంటి అంశాలపై స్పష్టమైన వివరాలు అందించారు. గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కావడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రాజంపేట్ హబ్ ప్రాసెసింగ్ ఆఫీసర్ సంధ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీముఖ్, సీఎస్‌పీ ప్రతినిధి దుర్గం రాకేష్, రామగిరి రాంబాబు, ఖాతాదారులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి

- ప్రజల ప్రశంసలు పొందుతున్న ఎస్ఐ శ్రీకాంత్

నవతెలంగాణ-తిర్యాణి

మండలంలోని యువత ఉన్నత చదువులకు ఉపయోగపడే తాము ఏదో ఒకటి చేయాలని తపించిన ఎస్ఐ శ్రీకాంత్ పాత పోలీస్‌స్టేషన్ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని సంకల్పించారు. నిరుపయోగంగా ఉన్న భవనం చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడంతో పాటు భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఎస్ఐ ఎస్పీ శ్రీనివాస్‌రావు, ఏఎస్‌పీ చిత్తరంజన్ అనుమతి, ప్రోత్సాహంతో స్వయంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పోలీస్ సిబ్బందితో వారం రోజుల పాటు భవనం పరిసరాలను శుభ్రంగా చేశారు. భవనానికి తన సొంత ఖర్చులతో మరమ్మత్తులు చేయించారు. విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని నమ్మే వ్యక్తులతో ఎస్ఐ శ్రీకాంత్ ఒక్కరు. ఏ గ్రామానికి సందర్శనకు వెళ్లిన ముందుగా గ్రామంలో పిల్లలందరు పాఠశాలలకు వెళ్తున్నారా లేదా అని ఆరా తీసి ఎవరైన పాఠశాలకు వెళ్లని వారుంటే వారికి నోటు పుస్తకాలను అందజేసి పాఠశాలలో చేర్పిస్తారు. ఇప్పుడు తన ఉద్యోగరీత్యా శాంతిభద్రతలను పరిరక్షిస్తూ మరోవైపు సేవా కార్యక్రమాలను చేపడుతున్న ఎస్ఐ మండల ప్రజల ప్రశంసలను పొందుతున్నారు. మండలంలో గ్రంథాలయం లేకపోవడంతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతీయువకులకు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడనుంది. విద్యార్థులకు అవసరమయ్యే అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని త్వరలోనే జిల్లా పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాలతో అతి త్వరలో ఈ గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామని ఎస్ఐ తెలిపారు.

కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ నిర్లక్ష్యం

- రెండు పేపర్లు ఇవ్వాల్సి ఉండగా
- ఒకే బుక్‌లెట్ ఇవ్వడంతో విద్యార్థుల ఆందోళన



సీఎస్‌ను నిలదీస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఒకేషనల్ బ్రిడ్జి కోర్స్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ సపన్ మండల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ రెండు బుక్‌లేట్ ఇవ్వాల్సి ఉండగా బాటనీ, జువాలజీ కలిపి ఒకే బుక్‌లేట్ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బ్రిడ్జి కోర్స్ విద్యార్థులు శనివారం 22 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు గురువారం 33 మంది పరీక్షలు రాశారు. మొత్తం 55 మంది విద్యార్థుల భవిష్యత్తు నష్టపోయే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన చెందారు. విద్యార్థులు రెండు బుక్లెట్లు ఇవ్వాలని అడిగిన, సీఎస్, ఇన్విజిలేటర్ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు విద్యార్థులు ఆరోపించారు. సపన్‌ను నీలదీయంతో హస్యస్పదంగా తీసుకోవడంతో ఆందోళన చేశారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ అక్కడి చేరుకొని ఉన్నతాధికారులకు లేటర్ రాయడం, ఈ విషయమే కేజీబీవీ ప్రత్యేక అధికారి అరుణ ఫిర్యాదు చేయడంతో ఆందోళన విరామించారు. ఈ విషయమై కళాశాల సీఎస్‌ను సంప్రదించగా ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు అన్యాయం జరుగుతే పూర్తి బాధ్యత తానే వహిస్తానని తెలిపారు. ఈ విషయమై డీఐఈఓ కళ్యాణి విద్యార్థులకు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థుల ఆందోళన విరమించారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నియోజకవర్గ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

- ఎమ్మెల్యే కోవలక్ష్మి



జాబ్‌మేళాలో నియమాక పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే కోవలక్ష్మి పునరుద్ఘాటించారు. శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సౌజన్యంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని యువతులకు రోజ్ గార్డెన్‌లో జాబ్ మేళా నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. దానికోసమే నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా హైదరాబాద్‌లోని ప్రముఖ కంపెనీలో ఉత్పత్తి కేంద్రాల వద్ద ప్యాకింగ్ సెక్షన్‌లో యువతులు పని చేయాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గం నుండి 2000 మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. యువతులు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా ముందుకు రావాలన్నారు. జాబ్ మేళా నిర్వహణకు యువతులు పెద్ద ఎత్తున తరలి రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన నియోజకవర్గంలో యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అభినందించారు. ఎస్కేఎస్ఎస్ ఫీల్డ్ మేనేజర్లు కృష్ణ, శివ మాట్లాడుతూ యువతులకు రూ.19,000 వేతనం చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ ఉంటుందన్నారు. అవకాశాలు ఎప్పుడు రావని వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే కృషితో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంటనే ఉద్యోగంలో చేరిన వారికి బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం యువతుల వద్ద నుండి అప్లికేషన్లు స్వీకరించడంతో పాటు హైదరాబాద్ వరకు వెళ్లడానికి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. జాబ్ మేళాకు స్పందన రావడం పట్ల పార్టీ నాయకులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు కోవ సాయినాథ్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహమ్మద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, మాజీ ఎంపీపీ సౌందర్య, జిల్లా నాయకులు పోచయ్య, సంజీవ్, గంధం శ్రీనివాస్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-దహెగాం

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం కేంద్రాల్లో మార్చి ఐదున ప్రారంభమైన ఇంటర్ వార్షిక పరీక్షలు గురువారంతో ముగిశాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 128 మంది విద్యార్థులు కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 122 మంది విద్యార్థులు హాజరుకాగా ఆరుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ గణపతి తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ అభినందనీయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును ఆసెంబ్లీలో ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును కూడా అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల అసోషియషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నాయకులు పురుషోత్తం, సీహెచ్ రామయ్య, మురారి, యు నారాయణ అభినందనలు తెలిపారు.

రేపు పోడు సమస్యపై మహా ధర్నా



నవతెలంగాణ-బెజ్జూర్

పోడు భూముల సమస్యపై మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో శనివారం మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆదివాసీ నాయకులు సిడం సకారం తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామపంచాయతీలో గల పోడు రైతులను అటవీశాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గత సంవత్సరం సాగు చేసిన పంట కట్టెను తొలగించవద్దని, అటవీశాఖ అధికారులు రైతులకు తెలిపారన్నారు. అంతేకాకుండా పోడు భూముల్లో ట్రాక్టర్లతో దున్నకుండ, పంట చేనులో ట్రాక్టర్లు వెళ్లకుండా ఉండేందుకు యజమానులకు నోటీసులను అందించారన్నారు. నాలుగు దశాబ్దాలుగా సాగు చేస్తున్న పోడు భూముల రైతులకు, ట్రాక్టర్ యజమానులకు నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈ 14 నెలల కాలంలోనే ఇంత దుర్మార్గంగా అటవీ శాఖ అధికారులు వ్యవహరించడం సమంజసం కాదన్నారు. అటవీశాఖ అధికారుల తీరుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోనేరు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, పోడు రైతులు హాజరై విజయవంతం చేయగలరని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ జేఏసీ మండలం గౌరవ అధ్యక్షులు సిడం సకారం, మాజీ పీఏసీఎస్ చైర్మన్ డోకి వెంకన్న, మాజీ కో ఆప్షన్ సభ్యులు బషరత్ ఖాన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు పుల్లూరి సతీష్ కుమార్, నాయకులు సద్మేక పురుషోత్తం, దందర మానుకయ, ముడిమడుగుల పెంటయ్య, మడావి చిన్నన్న తెలంగాణ జావిద్ ఉన్నారు.

జిల్లాలో ఇందిరా ఫెలోషిప్ మహిళా శక్తి అభియాన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈనెల 22, 23న ఇందిరా ఫెల్లోషిప్ తెలంగాణ రాష్ట్ర మహిళ శక్తి అభియాన్ క్యాంప్‌ను జిల్లాలోని లింగాపూర్ మండలం చోర్‌పెల్లిలో నిర్వహించనున్నట్లు ఇందిరా ఫెలోషిప్ ఆదిలాబాద్ లోక్‌సభ కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించే ఇందిరా ఫెలోషిప్‌కు కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్రమంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. విద్యా, వైద్య రంగంతో పాటు, పాలన రంగంలో కూడా మహిళలకు 50 శాతం స్థానం కల్పించాలనే ఉద్దేశ్యంతో 2023 అక్టోబర్ 14న రాహుల్ గాంధీ ఇందిరా ఫెలోషిప్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి రంగంలో మహిళలను ఉన్నత స్థానానికి చేర్చడమే దీని లక్ష్యమన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జ్ఞాపకార్థం ప్రారంభించిన ఈ కార్యక్రమంతో మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళా సాధికారత కోసం మహిళలందరూ ఇందిరా ఫెల్లోషిప్‌లో చేరాలన్నారు. కార్యక్రమంలో ఇందిరా పెల్లోషిప్ సభ్యులు దుర్గం కళావతి, యశోద, ఇందిరా, ప్రతిభ, విజయ, రాజేశ్వరి, పద్మ, శంకరమ్మ, రేణుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెందూర్ సుధాకర్, ఆత్రం భీమ్రావు, గుండా శ్యామ్, సిడాం తిరుపతి, టెకం గంగారం, సురేష్ పాల్గొన్నారు.

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి



నవతెలంగాణ-తిర్యాణి

పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే విజయం సాధ్యమవుతుందని రెబ్బెన సీఐ బుద్దె స్వామి అన్నారు. గురువారం పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెలిమెల గ్రామంలో గల బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు సీఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి, తపన, పట్టుదల, సమయపాలన విజయానికి దోహదం చేస్తాయన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. చదువు జ్ఞానాన్ని పెంచుతుందన్నారు. విద్యార్థులు ఎటువంటి భయం, ఒత్తిడి లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా సీఐ లేక ఎస్ఐని సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జైజంగో జై లింగో ఆలయంలో పూజలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రం పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క జిల్లా కేంద్రంలోనీ పాండి కూపర్ లింగో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలన్నారు. అనంతరం గొండ్వాన ఫౌండేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గొండ్వాన ఫౌండేషన్ చైర్మన్ సిడాం తిరుతి, ప్రధాన కార్యదర్శి కుర్సెంగ మారుతి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శాఖాహార జంతువుల గణనపై అవగాహన

నవతెలంగాణ-జన్నారం



శాఖాహార జంతువులను లెక్కించడం, వాటిని గుర్తించడంపై అటవీశాఖ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఇందన్‌పల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడవిలో పలు ప్రాంతాల్లో అవగాహన కల్పించారు. వన్యప్రాణుల గణనపై హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యుడు ఎల్లం తెలియజేశారు. ప్రతి బీట్‌లో రెండు కిలోమీటర్ల మేర ట్రాన్సెక్ట్ లైన్ ఏర్పాటు చేసుకుని, లైన్‌లో నేరుగా కనిపించిన జంతువులు, ఆనవాళ్ళ, మలం, అడుగులు, చెట్లపై పడిన వెంట్రుకలు తదితర వివరాలను సేకరించి వన్యప్రాణులను లెక్కించాలన్నారు. అన్ని రేంజ్లలో శిక్షణ సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు హనుమంతరావు, ముసిపుద్దీన్, అడవి శాఖ అధికారులు పాల్గొన్నారు.

సీజన్-2 క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-తాండూర్



తాండూర్, మాదారం ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య గురువారం సర్కిల్ కార్యాలయం ఆవరణలోని క్రీడ ప్రాంగణంలో తాండూర్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.40వేల నగదుతో పాటు మెమెంటో, రెండవ బహుమతి రూ.20వేలతో పాటు మెమెంటో, పోటీల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాసాడి శివర్ధన్, మైదం అనిల్, శివ, అనుదీప్ రాజు, సహన కిరణ్, శ్రీధర్, సల్మాన్ ఖాన్, ప్రమోద్, వెంకటస్వామి, బీజేపీ సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి పాల్గొన్నారు.

బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని సంతకాల సేకరణ



నవతెలంగాణ-మంచిర్యాల

పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని, చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 నుంచి 32 రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు సమర్పించాయన్నారు. తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి లేక పంపినప్పటికీ బీసీ బిల్లు పెట్టకపోవడం బీసీలను రాజకీయంగా అణగదొక్కడమేఅవుతుందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఇందులో రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘునందన, శాఖపూరి భీమ్‌సేన్, అక్కల రమేష్, శ్రీపతి రాములు, సతీష్, రాజేశం, మల్లేష్, మల్లేష్, చంద్రకాంత్, శంకర్ పాల్గొన్నారు.

అధికారులకు క్వార్టర్ కౌన్సెలింగ్



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సింగరేణి అధికారులకు క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 9 మంది అధికారులు వారి సీనియారిటీ ప్రకారం క్వార్టర్‌లను ఎంచుకున్నారు. ఈ కౌన్సెలింగ్‌లో కమిటీ కన్వీనర్ సత్యనారాయణ, సభ్యులు ఏజీఎం ఫైనాన్స్ బీభత్స, డీజీఎం (ప) అరవిందరావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డీవై పీఎం రాజేశ్వరరావు పాల్గొన్నారు.

అర్హత ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-జన్నారం

అర్హత ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొండగుర్ల లింగన్న, మండల నాయకుడు అంబటి లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలోని అక్క పెల్లిగుడా గ్రామంలో పార్టీ సర్వేలో భాగంగా పర్యటించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రతి మహిళకు రూ.12000, గృహ లక్ష్మీ పథకం కింద రూ.2500 ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వకుండా మహిళలను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గ్రామంలో చాలామంది పెన్షన్‌కు అర్హత ఉండి రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారందరినీ గుర్తించి వెంటనే పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓడిపల్లి చంద్రన్న, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థినులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

విద్యార్థినులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలతో కల్పించడంతో పాటు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచి నూతన మెనూ అమలుపర్చడం జరిగిందన్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు సూచించారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

రేండ్లగూడ పశువుల సంత వేలంపాట పూర్తి

నవతెలంగాణ-జన్నారం

రేండ్లగూడ గ్రామపంచాయతీలో ప్రతి సోమవారం నిర్వహించే పశువుల వారసంతకు సంబంధించి వేలంపాటను పంచాయతీ అధికారులు గురువారం నిర్వహించారు. ఈ వేలంలో ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా వేలం పాటపాడి దేవునిగూడకు చెందిన కొంతం సత్తయ్య దక్కించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీకాంత్, మండల పంచాయతీ అధికారి జలంధర్, పంచాయతీ కార్యదర్శి లకావత్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ అల్లం రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లాలో శుక్రవారం ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య తెలిపారు. పరీక్షల కోసం జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 4730 మంది బాలురు, 4468 మంది బాలికలు, గతంలో అనుత్తీర్ణులైన 221 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటటుందని, విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. కేంద్రాల్లో వసతి, సౌకర్యాలతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరికైనా సందేహాలుంటే కంట్రోల్ రూమ్ నంబర్ 7032463114, 9440688034లో సంప్రదించాలని కోరారు.



లక్షెట్టిపేట : వివరాలు తెలియజేస్తున్న ఎంఈఓ

లక్షెట్టిపేట : పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి హెలెన్ డారతి తెలిపారు. మండల పరిధిలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యార్థులను పరీక్షలకు ఇప్పటికే టీచర్లు సిద్ధం చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి వారికి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మండలంలో 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 614 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాలను మండల విద్యాధికారి పరిశీలించి ఆయా పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ఒక ఇన్విజిలేటర్ ఉంటారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల ముందు సీల్డ్ కవర్‌లో ఉన్న పేపరు తీసేలా ఏర్పాట్లు చేశారు. ప్రయివేట్ స్కూల్స్‌లో సీసీ కెమెరాలు ఇప్పటికే ఉండగా, జిల్లా పరిషత్ హైస్కూల్స్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.. ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు ఎలా రాయాలో మానసికంగా విద్యార్థులను ఉపా ధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఇప్పటికే సిద్ధం చేశారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి



విద్యార్థికి హాల్ టికెట్‌ను అందిస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-జన్నారం

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పదవ తరగతి పరీక్షలు రాయాలని జడ్పీ సీఈఓ గణపతి అన్నారు. మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో బుధవారం రాత్రి బస చేసి విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించారు. విద్యార్థులకు పై చదువులు చదవటానికి పదవ తరగతి అనేది తొలి మెట్టని అన్నారు. భయపడకుండా పదవ తరగతి పరీక్షలు రాసి మొదటి స్థానంలో ఉత్తీర్ణులు కావాలన్నారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని సూచించారు కార్యక్రమంలో డీబీసీడీఓ పురుషోత్తం, ఉపాధ్యాయులు కొంద్రు జనార్ధన్, రిసోర్స్ పర్సన్ అశోక్, పంచాయతీ కార్యదర్శి రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి పరీక్షలు పునాదని తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కలమడుగు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో టెన్త్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు రాజన్న, రమేష్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై సంబరాలు

నవతెలంగాణ-జైపూర్

బీసీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందిన న్యాయపరమైన చిక్కులు ఎదురవకుండా 42 శాతం బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించడం కోసం భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని జిల్లా బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ ఆమోదం పొందిన సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డెపల్లి మనోహర్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందటం ఒక ముందడుగుగా పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వ పరిమితుల్లో సైతం ఈ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఇది బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాడిన బీసీ కులాల వారికి విద్య ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో అమలు చేయడానికి అవకాశం కల్పిస్తూ బిల్లును ఆమోదింపజేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు ఆమోదం రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా సామాజిక న్యాయాన్ని సాధించేందుకు పోరాటం చేస్తున్న అన్ని బీసీ సంఘాలు, హక్కుల కోసం కృషి చేస్తున్న వారందరికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ మండల అధ్యక్షులు వేముల మల్లేష్, చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవిడపు గణేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహమ్మద్ ఫయాజోద్దీన్, వెంకటేశ్వర్లు, జైపాల్ గౌడ్, నామాల తిరుపతి, అర్కె సంతోష్ యాదవ్, ఇప్పలపల్లి బాపు, రామాగౌడ్, రాజాగౌడ్, అంజన్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పద్దపల్లి మహదేవ్, అరిగిల శ్రీనివాస్, జంగిటి రమేష్, తోకల రాజయ్య, ఇప్పలపల్లి రాజు, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



జైపూర్ : సంబరాలు జరుపుకుంటున్న బీసీ కుల సంఘాల నాయకులు



లక్షెట్టిపేట : సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

లక్షెట్టిపేట : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ అంబేద్కర్ చౌరస్తాలో మండల, పట్టణ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడి, డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపిణీ చేసి టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో భవిష్యత్‌కు భద్రత

నవతెలంగాణ-జైపూర్

ఆహార పంటలతో పాటు ఆయిల్ ఫామ్ సాగు రైతు భవిష్యత్‌కు భద్రత కల్పిస్తుందని భీమారం వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ అన్నారు. మాట్రిక్ ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ మురళీకృష్ణతో కలిసి గురువారం పోలంపల్లి శివారు రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహణ కల్పించారు. మొక్కలు నాటిన మూడు సంవత్సరాల తరువాత 30 సంవత్సరాల పాటు రైతుకు ఆర్థిక తోడ్పాటు అందుతుందని తెలిపారు. అంతే కాకుండా ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు దశల వారిగా ప్రభుత్వం రాయతీలు అందిస్తోందన్నారు. మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలుగా వేరు శనగ, మొక్క జొన్న, పెసర, మినుము, నువ్వులతో పాటు కూరగాయలు సాగు చేసుకోవచ్చునని తెలిపారు. క్షార గుణము కలిగిఉన్నా ఉప్పు నేల, నీరు నిలువఉండే నెలలు ఆయిల్ ఫామ్ సాగుకు అనువు కాదన్నారు. అదే విధంగా 2 సంవత్సరాలలోపు మొక్కలు నాటుకోవడం మంచిదన్నారు. జూన్ నుండి డిసెంబర్ మధ్య కాలంలో నాటుకోవడం అవసరమనర్నారు. మొక్కలు నాటిన నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి అందుతోందని తెలిపారు. 4వ సంవత్సరంలో 2 నుండి 3 క్వింటాళ్ల, 5వ సంవత్సరం 4 నుండి 5 క్వింటాళ్ల, 6వ సంవత్సరం 6 నుండి 7 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. 7వ సంవత్సరం నుండి 30 సంవత్సరాల పాటు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడితో ఆర్థిక లాభం అందుతుందన్నారు. నీటి వసతి కలిగిన రైతులు సూక్ష్మ సేద్యం ద్వార ఆయిల్ ఫామ్ మొక్కలకు నీరందిస్తూ అతి తక్కువ పెట్టుబడులతో ఆశించిన దిగుబడి పొందవచ్చునని వివరించారు. ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను వినియోగించుకుంటు ఆర్థికంగా ఎదగాలన్నారు. వ్యవసాయ శాఖ అధకారుల సూచనలు కూడా పాటించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్, మాట్రిక్ ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిదులు, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ సుధాకర్

ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించాలి

తాండూర్ : ఉపాధి హామీ కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని సీపీఐ(ఎం) నాయకులు దేవదాసు డిమాండ్ చేశారు. స్థానిక సమస్యల సర్వేలో భాగంగా గురువారం రంగపేట, మాలగురిజాలలో ఉపాధి హామీ కూలీలను సీపీఐ(ఎం) బృందం కలిసింది. ఈ సందర్భంగా కూలీలు బృందానికి తమ సమస్యలను వివరించారు. గత 8 వారాల నుంచి చేసిన పనికి కూలీ డబ్బులు రావడం లేదని తెలిపారు. పనికి తగ్గ కూలీ ఇవ్వడం లేదని, కూలీ గిట్టుబాటు కావడం లేదన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ కూలీలకు ఉపాధి లేకుండా చేయాలని చూస్తుందని ఆరోపించారు. సీపీఎం పార్టీ పోరాటాల ఫలితంగా ప్రవేశపెట్టి ఉపాధి హామీ పనుల మూలంగా పేదలకు ఉపాధి దొరుకుతుందన్నారు. సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామని కూలీలకు భరోసా ఇచ్చారు. బృందంలో బెల్లంపల్లి సీపీఎం ఏరియా కార్యదర్శి గుమాస అశోక్, గ్రామ శాఖ కార్యదర్శి. నాయకులు కోడి కిష్టయ్య, గుమాస శ్రీనివాస్, డోంగిరి గోపాల్, డోంగిరి మల్లేష్, గుమాస బాపు, రాజేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



నవతెలంగాణ-మందమర్రి

రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ గురువారం మందమర్రి సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్లను సందర్శించారు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్, మందమర్రి ఎస్ఐలు జి.రాజశేఖర్, ఎస్ఎస్.రాజశేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాట్లను గుర్తించారు. ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను సంబంధిత అధికారులకు తెలిపేందుకు పరిశీలించినట్లు తెలిపారు. జాతీయ రహదారి సమీప గ్రామాలు, కాలనీ ప్రజలు రోడ్డును నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే దాటాలని, పశువులను రోడ్లపైకి విడిచిపెట్టరాదని సూచించారు.

సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారుల చొరవ



నవతెలంగాణ-తాండూర్

భూపంపకం విషయంలో ఏర్పడ్డ సమస్య పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు చొరవ చూపారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గంపలపల్లి గ్రామానికి చెందిన బర్ల సుగుణకు అదే గ్రామ శివారులో సర్వే నెంబర్ 18లో 8.19 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సగం వాట చిన్న కుమారుని పేరిట పట్టా మార్పు జరుగగా మిగతా 4.10 ఆమె పేరునే ఉంది. దీంతో భూ పంపకాల విషయమై అన్నదమ్ముల మధ్య గొడవ నెలకొంది. తల్లి సాధక బాధకాలు చూడడం మానేశారు. దీంతో సుగుణ ఈ విషయమై ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంది. రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని ఆమెకు న్యాయం చేయాలని కోరుతూ సీనియర్ సిటిజెన్ యాక్ట్ అమలుకై గురువారం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు.

23న రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జన్నారం

ఈనెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం, మంచిర్యాలలోని ఎఫ్ఏసీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆలం పోచయ్య, ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్ అన్నారు. గురువారం మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి విశేషమైన కృషి జరుగుతుందన్నారు. ఈనెల 23న మంచిర్యాలలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి రెవెన్యూ ఉద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం హజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీటీ రామ్మోహన్, డివిజన్ అధ్యక్షులు సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మండలంలోని ఇటిక్యాల-1 అంగన్‌వాడీ సెంటర్‌లో కొత్తగా వస్తున్న ఇద్దరు పిల్లలకు గురువారం అక్షరాభ్యాసం చేశారు. వారిని ప్రిస్కూల్‌కి తీసుకోవడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శాంత, ఆయా సమత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

అంకెల గారడీని తలపించిన బడ్జెట్

నవతెలంగాణ-జన్నారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండవ బడ్జెట్‌లో గల్ఫ్ బాధితులకు అన్యాయం చేసిందని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మండల అధ్యక్షుడు ఎం.తిరుపతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో గల్ఫ్ కార్మికుల ఓట్ల కోసం గల్ఫ్‌బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నెరవేర్చడంలో విఫలం చెందారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు గల్ఫ్ కార్మికులు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో గల్ఫ్ తగిన గుణపాఠం చెప్పాని పేర్కొన్నారు.

పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రూరల్ మండల విద్యాధికారి కంటె నర్సయ్య అన్నారు. మండలంలోని జెడ్పీఎస్‌ఎస్ యాపాలగూడ, ఏహెచ్‌ఎస్ మామిడిగూడలలో సెంటర్లు ఏర్పాటు చేయగా, ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఫర్నీచర్, టాయిలెట్స్, విద్యుత్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించడం జరగిందన్నారు. విద్యార్థులు గంట ముందే సెంటర్లకు చేరుకోవాలన్నారు. ఆయన వెంట చీఫ్ సూపర్డెంట్, పరీక్షల నిర్వహణ అధికారి శ్రీనివాస్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ దిలీప్, కస్టోడియన్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలోని పదో తరగతి చదువు తున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ముత్యాలిబాయి హమ్ము నాయక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షులు ఆడే నూర్ సింగ్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, మంచి మార్కులు సాధించాలని, మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ రజిత, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కరణ్ సింగ్, అంబారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విపత్తు సంభవించినప్పుడు స్థానికంగా ఉండే యువత, అధికారులు స్పందించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ తరపున ఆపదమిత్ర పేరుతో టీటీడీసీలో ఈనెల 17 నుంచి 29వ తేది వరకు నిర్వహిస్తున్న శిక్షణను కలెక్టర్ గురువారం సందర్శించారు. శిక్షణకు వస్తున్న గ్రామ, మండల స్థాయి అధికారులతో పాటు యువకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు సమయంలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ రావడానికి సమయం పడుతుందన్నారు. ఆ సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా స్థానికులకు ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, రెవెన్యూ, సివిల్ సప్లయి, పంచాయతీ కార్యదర్శులు, యువకులు నిత్యం 100 మందికి 17 నుంచి 29వ తేది వరకు వారం రోజుల పాటు భోజన సదుపాయాలతో ఈ శిక్షణ కొనసాగుతోందన్నారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు, వైద్యులు డాక్టర్ హరీష్, స్వామి, సిబ్బంది ప్రభాకర్, స్వామి, మహేందర్ ఉన్నారు.

రాంజీగోండ్ వర్ధంతి అధికారికంగా నిర్వహించాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

రాంజీగోండ్ 167వ వర్ధంతి సభను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంబు అన్నారు. గురువారం వైస్సార్‌కాలనీలో నిర్వహించిన ఆదివాసీ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కురన్నపేట్‌లో ఏప్రిల్ 9న రాంజీగోండ్ వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశపు తొలి గిరిజన పోరాటయోధుల్లో ఒకరు అని, 1857 సిపాయిల తిరుగుబాటుకు ముందు నుంచే జిల్లాలో బ్రిటిష్ శాసనాన్ని వ్యతిరేకించి పోరాడిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. రాంజీగోండ్ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి, నిర్మల్ ట్యాంక్ బండ్ వద్ద ఆయన స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ డిమాండ్ చేశారు. నిర్మల్‌లోని వెయ్యి ఊడలమర్రి చెట్టు వద్ద అధికారికంగా నివాళులర్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఆదివాసీ సంఘాల నాయకులు ఆత్రం గంగారాం, మడావి జంగు, సిడాం గంగాదాస్, గేడం నాగోరావ్, సిడాం సంతోష్, సిడాం గంగారాం, పెంద్రం ఆనందరావు, సోయం సూర్యభాన్, ఉయిక భీంరావు, గేడం గణేష్, నైతం భీంరావు, కుడిమెత విజయ్ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్ రూరల్ మండలంలోని ముజాపూర్ గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. లక్ష్మణచాంద మండలంలోని చింతల్‌చాంద గోదావరి పరివాహక ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు బుధవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి ఆర్టీసీ డిపోకు తరలించినట్లు రూరల్ సర్కిల్ సీఐ కృష్ణ తెలిపారు.

మెరుగైన వైద్యమందించేందుకు కృషి

నవతెలంగాణ-ఖానాపూర్

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశానికి హాజరయ్యారు. ముందుగా వైద్య సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయివేటు ఆస్పత్రులకు ధీటుగా వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు. మరి కొద్ది రోజుల్లో ఎక్స్‌రే యంత్రం అందుబాటులో వస్తుందన్నారు. రోగులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ఇందులో ఆస్పత్రి సూపరింటెండెండ్ వంశీ, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహసీల్దార్ సుజాత రెడ్డి, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన బొడిగె కళ కుమారుడు గణేష్ బోరిగామ వద్ద ప్రమాదానికి గురై మరణించడంతో గురువారం ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ పరామర్శించారు. రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. అదే గ్రామానికి చెందిన గదం భోజవ్వ అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

పైథాన్‌పై విస్తృత ఉపన్యాసం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని గిరిజన డిగ్రీ కళాశాలలో పైథాన్ ప్రోగ్రాంపై కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ గురుకుల డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పైథాన్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆమెను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకృష్ణ, భార్గవి, ప్రీతం పాటిల్, సునిల్ ఉన్నారు.

అంకెల గారడి బడ్జెట్‌లో ఆదిలాబాద్‌కేమీ లేదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా ఉందని, ఆదిలాబాద్‌కు ఎలాంటి నిధులు కేటాయించలేదని, మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బడ్జెట్ కేటాయించకపోవడంపై ఆక్షేపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.3.04 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఆదిలాబాద్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. బీఆర్‌ఎస్ హాయంలో 2016-17లో ప్రారంభించిన చెనక-కోర్ట బ్యారేజ్‌కు నిధులు ఇవ్వలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా దీనిపై అసెంబ్లీలో మాట్లాడకపోవడం సిగ్గు చేటన్నారు. సీఎం మంచి వాడని ఎమ్మెల్యే.. ఎమ్మెల్యే మంచివాడని సీఎం.. ఒకరినొకరు ప్రశంసిస్తున్నారని, కానీ నిధులు విషయంలో ఎందుకు పాయల శంకర్ సీఎంను నిలదీయడం లేదని ప్రశ్నించారు. ఇద్దరి మధ్య స్నేహం మంచిగా ఉందికాదా నిధులు ఎందుకు తీసుకురాలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అక్రమ భూములపై ఉద్యమిస్తున్న తరణంలో సీఎంకు దగ్గర కావాలని ఎమ్మెల్యే చూస్తున్నారని ఆరోపించారు. ప్రజల గురించి ఆయనకు పట్టింపు లేదని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ హాయంలో ఎస్సీ,

- మాజీ మంత్రి జోగు రామన్న



ఎస్టీ, బీసీ మైనార్టీలకు సమన్యాయం చేసేలా బడ్జెట్‌ను పెట్టామన్నారు. కానీ కాంగ్రెస్ తక్కువ బడ్జెట్ పెట్టిందన్నారు. ఇది కేవలం ప్రజలను మోసం చేయడానికే పెట్టారని ఆరోపించారు. నియోజకవర్గానికి

సంవత్సనానికి 3500 ఇండ్ల చొప్పున ఇస్తామని చెప్పిన సీఎం, బడ్జెట్లో మాత్రం దానికి అనుగుణంగా నిధులు కేటాయించలేదన్నారు. తెలంగాణ ప్రజలు అబద్ధాలను నమ్ముతారని, నేను కూడా అబద్ధాల బడ్జెట్ పెట్టాను అనేలా ఉందని ఎద్దేవ చేశారు. సమావేశంలో విజ్జగిరి నారాయణ, పట్టణ అధ్యక్షులు అజయ్, గండ్రత్ రమేష్, సాజితోద్దీన్, పవన్ నాయక్, మార్కెట్టి గోవర్ధన్, గంగయ్య అశోక్ స్వామి, దాసరి రమేష్, దమ్మ పాల్, బుట్టి శివకుమార్, దయానంద్, మౌర్య సురేందర్, మహేష్, ఫెరోస్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లాలో ఈనెల 4న ప్రారంభమైన ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిసాయి. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సౌకర్యాలు కల్పించారు. చివరి రోజు పరీక్షకు 8,323 మంది విద్యార్థులకు గాను 7,977 మంది హాజరు కాగా 346 మంది గైర్హాజరైనట్లు డీఐఈఓ జాదవ్ గణేష్ తెలిపారు. శుక్రవారం నుంచి మూల్యాంకనం ప్రారంభమవుతుందని సంబంధిత అధ్యాపకులు రిపోర్ట్ చేయాలన్నారు.

కిక్కిరిసిన బస్టాండ్..

ఇంటర్మీడియెట్ పరీక్షలు ముగియడంతో ఆదిలాబాద్ నుంచి విద్యార్థులు తమ ఊర్లకు ఇంటికి పయనమయ్యారు. గురువారం చివరి పరీక్ష ముగియగానే హాస్టల్ నుంచి తమ లగేజ్‌తో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుని బస్సుల కోసం ఎదురు చూశారు. దీంతో విద్యార్థులు, వారిని తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లిదండ్రులతో బస్టాండ్ కిక్కిరిసిపోయింది. ప్రయాణ ప్రాంగణమంత సందడిగా మారింది.

పోటాపోటీగా ప్రచార కరపత్రాల పంపిణీ...

మా డిగ్రీ కళాశాలలో చేరలంటూ ఆయా కళాశాలల అధ్యాపకులు, యాజమాన్యాలు అడ్మిషన్ల క్యాంపెనింగ్ విస్తతంగా చేపడుతున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనప్పటి నుండి ఆయా సంస్థలు, కళాశాల యాజమాన్యం ప్రచార కరపత్రాలతో పట్టణంలోని ఆయా పరీక్ష కేంద్రాలకు వెళ్తూ పంపిణీ చేశారు. గురువారం పరీక్ష కేంద్రాల నుండి బయటకు వస్తున్న విద్యార్థులకు పోటాపోటీగా కరపత్రాలను పంపిణీ చేస్తూ దర్శనమిచ్చారు.

నిర్మల్‌టౌన్ : బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు గురువారంతో ముగిశాయి. గురువారం పరీక్ష ముగిసిన అనంతరం పరీక్ష సెంటర్ల వద్ద తోటి విద్యార్థులతో మధురానుభూతులను పంచుకున్నారు. రెండు సంవత్సరాల విద్యా జీవితంలో స్నేహితులతో ఉన్న అనుబంధం ఎప్పటికి మరవలేనిది పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ విద్య గురించి, భవిష్యత్తులో చదవబోయే ఉన్నత విద్యల గురించి గురించి కాసేపు చర్చించుకున్నారు.





రిమ్స్‌లో యూడీఐడీ సదరం క్యాంప్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వికలాంగత్వ సర్టిఫికెట్లరను గతంలో సదరం ద్వారా అందించగా ప్రస్తుతం యూడీఐడీ కార్డును అందిస్తున్నట్లు కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా గురువారం రిమ్స్‌లో నిర్వహించిన సదరం క్యాంప్‌ను కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆన్‌లైన్ నమోదు. పార్ట్-బీ నమోదు తదితర వాటిని పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 20 మంది వికలాత్వ సర్టిఫికెట్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా వారిని వైద్యులు పరీక్షించి వికలాంగ శాతాన్ని నిర్ధారిస్తారన్నారు. గతంలో సదరం క్యాంపులు ద్వారా సర్టిఫికెట్లను అందించడం జరిగేదని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం 21 రకాల వికలాత్వాన్ని చేర్చి యూడీఐడీ ద్వారా నేరుగా ఇంటికే సర్టిఫికేట్‌ను పంపిస్తుందన్నారు. తొలి రోజు సాంకేతిక సమస్యలు వచ్చాయని, దాన్ని అధిగమించి పార్ట్-బిని మ్యాన్యువల్‌గా ఇస్తున్నారన్నారు. ఇందులో రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్, డీఆర్డీఓ రాథోడ్ రవీందర్, డీడబ్ల్యూఓ మిల్కా, రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, ఆయా విభాగాల వైద్యులు పాల్గొన్నారు.

అర్థ గణాంఖశాఖ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ అర్థ గణాంఖశాఖ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ఎన్నికలు స్థానిక టీఎన్జీఓ సంఘ భవనంలో గురువారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో అర్థ గణాంఖశాఖ, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా తొగరి దయాకర్, కార్యదర్శిగా కడదరపు అభిలాష్, వైస్ ప్రెసిడెంట్‌గా జె. గంగా రెడ్డి, జాయింట్ సెక్రటరీగా పూజిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహేందర్‌రెడ్డి, ట్రెజరర్‌గా ఎస్.నిర్మల, కార్యనిర్వాహక సభ్యులుగా డి.శ్రీనివాసులు, యస్.ప్రసాద్, టీ.సాయ్ చరణ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గం 2025 నుండి 2028 వరకు ఉంటుందని టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు అశోక్ తెలిపారు. ఉద్యోగులు సంఘం బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. అలాగే అర్థ గణాంక శాఖలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకూ నియామక పత్రాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఎట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, సభ్యులు సంజయ్, సంతోష్ పాల్గొన్నారు.

నీటి గుంతల గుర్తించడానికి స్థల పరిశీలన



నవతెలంగాణ-నేరడిగొండ

కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు నీటి గుంతలు ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో రాజ్‌వీర్ తెలిపారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో స్థల పరీశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి గుంతల ఏర్పాటుతో నీటి నిల్వ శాతం పెరిగి, వేసవి వంటి సమయాల్లో నీటి సమస్య తలెత్తకుండా ఉంటుందన్నారు. అందుకే కలెక్టర్ నీటి గుంతల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. రోజుకు వీలైనన్ని గ్రామాల్లో స్థల పరిశీలన చేయాలని ఆదేశించగా, అందులో భాగంగానే గ్రామాల్లో స్థల పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందులో ఎంపీఓ లక్ష్మణ్, ఏవో కృష్ణవేణి, ఏఈఓ సౌజన్య, ఎఫ్ఏ లతా, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంట్లో నిల్వ ఉంచిన గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-తిర్యాణి



మండలంలోని నాయకపుగూడ గ్రామంలో గ్రామానికి చెందిన మేంద్రపు చిన్నయ్య ఇంట్లో గంజాయి ఉందనే వచ్చిన సచారం మేరకు ఎస్ఐ శ్రీకాంత్ పోలీస్, రెవెన్యూ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. ఇంటిలో తనిఖీలు చేపట్టగా 875 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. చిన్నయ్యపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రైల్వే స్టేషన్‌లో రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-తాండూర్



కాజీపేట నుంచి బలార్షాకు వెళ్లే ఆజ్ని ప్యాసింజర్‌లో గురువారం తెల్లవారు జామున రవాణాకు సిద్ధంగా ఉంచిన దాదాపు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ మోహన్ రాథోడ్ తెలిపారు. రైలులో ప్రయాణికులు వాడే టాయిలెట్స్‌లలో రేషన్ బియ్యం ఉంచుతున్నట్లు ఫిర్యాదులు అందడంతో తనిఖీలు చేసినట్లు వివరించారు. తనిఖీలో భాగంగా రేచిని రోడ్ రైల్వే స్టేషన్‌లో రవాణాకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యం పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తమను చూసి బియ్యం రవాణాదారులు బియ్యాన్ని వదిలి పారిపోయారన్నారు.స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని బెల్లంపల్లి రెవెన్యూ అధికారులకు అందజేస్తామన్నారు.

పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-తాండూర్

పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ మల్లేశం తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలతో పాటు విద్యా భారతి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షల సెంటర్లను సందర్శించి ఏర్పాట్ల పరిశీలించారు. రెండు సెంటర్లతో మొత్తం విద్యార్థులు 394 మంది పరీక్ష రాస్తున్నట్లు పేర్కొన్నారు.

చేనేత, జౌళి సాంకేతిక డిప్లొమా కోర్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రంలో నూతనంగా మంజూరు కాబడిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ-హైదరాబాద్ 2025-26 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరానికి గాను కేటాయించిన 60 సీట్లకు చేనేత- జౌళి సాంకేతిక డిప్లొమా కోర్సులో ప్రవేశంకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు కె. విద్యాసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరంలో కోర్సు వ్యవధిలో 6 సెమిస్టర్లు ఉంటాయని, కోర్సులో శిక్షణ కోరే అభ్యర్థులు 10వ తరగతి, తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, జూలై 1, 2025 నాటికి బీసీ, జనరల్ కేటగిరీలకు 23 సంవత్సరాల వయసు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల వరికి 25 సంవత్సరాల వయసు వరకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు 2025 ఏప్రిల్ మొదటి వారంలోగా హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు 9030079242 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన అరిగెల



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని మోతుగూడ గ్రామంలో గురువారం మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరావు సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగినదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సుంకరి పెంటయ్య, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ గడ్డల కరణ్, నాయకులు సత్రవేణి మల్లేష్, వెంకన్న, నాగేష్ పాల్గొన్నారు.

అసిస్టెంట్ నర్సింగ్‌కు దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామిక్ డెవెలప్మెంట్ ఆధ్వర్యంలో అసిస్టెంట నర్సింగ్‌లో శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం కార్యానిర్వాహకుల సంచాలకులు సజీవన్ తెలిపారు. ఆసిఫాబాద్‌లో టెన్త్ పాస్ ఆ పై అర్హత కలిగిన వారికి అసిస్టెంట్ నర్సింగ్‌లో అయిదు నెలల భోజన వసతితో కూడిన ఉచిత శిక్షణ,ఉద్యోగ అవకాశానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎస్సీ అభ్యర్థులు ఆధార్, రేషన్ కార్డు, పదవ తరగతి సర్టిఫికేట్, ఐదు పాస్ పోర్టు సైజు ఫోటోలతో సొసైటీ ఫర్ ఎకనామిక్ డెవెలప్మెంట్ ఆసిఫాబాద్ ఫోన్ నం 9948724728, 9129912926 ద్వారా సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వికలాంగుల ధ్రువీకరణ పత్రం ఇప్పించాలి



నవతెలంగాణ-కెరమెరి

దివ్యాంగు శ్రీకాంత్‌కు వికలాంగ ధ్రువీకరణ పత్రం అందించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కోరారు. గురువారం కలెక్టర్ వెంకటేష్ ధోత్రేని కలిసి వినతిపత్రం అందజేశారు. పది సంవత్సరాలుగా సదరం క్యాంపులకు తిరుగుతున్న డాక్టర్లు వికలాంగుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-ఖానాపూర్

వేసవి దృష్ట్యా ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉచిత చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మున్సిపల్ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థి.. విజయీభవ

- 52 పరీక్షా కేంద్రాలు.. 10,052 మంది విద్యార్థులు
- అన్ని ఏర్పాట్లు పూర్తి
- కేంద్రాల వద్ద 144, 163 సెక్షన్ అమలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4వ తేది వరకు జరిగే పరీక్షలకు సంబంధించి విద్యా శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 నిమిషాల వరకు పరీక్ష కొనసాగనుండగా విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతులను సమకూర్చారు. జిల్లా వ్యాప్తంగా 10051 మంది పరీక్షలు రాయనుండగా వారి కోసం 52 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కొనసాగే సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ తో పాటు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయనున్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏఎన్ఎంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు. విద్యార్థులు సమయం కంటే ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గతంలో నిమిషం నిబంధన ఉండేదని, ఇప్పుడు ఐదు నిమిషాల వరకు కేంద్రంలోకి అనుమతిస్తారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయండి

ఈ సందర్భంగా డీఈఓ ప్రణీత మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 52 కేంద్రాలను సందర్శించి అక్కడ వసతులను కల్పించడం జరిగిందని తెలిపారు. సెంటర్లను ఏ, బీ, సీ కేటాగిరిల్లో విభజించి ప్రణాళిక ప్రకారం పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. మొదటి సెట్ ను 9.30 నిమిషాలకు విద్యార్థులకు అందిస్తామన్నారు. బోర్డు నుంచి రెండు సెట్లు వచ్చాయని, పేపర్ లీక్ అయితే రెండవ సెట్ తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షను కొనసాగిస్తామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కాగా పట్టణంలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించి నంబరింగ్ పరిశీలించి సూచనలు చేశారు.

సారంగాపూర్ : ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు మండలంలో మొత్తం మూడు సెంటర్లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎంఈఓ మధుసూధన్ తెలిపారు. కేంద్రాల్లో తాగునీరు మరుగుదొడ్లు ఇతర సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు.

రైతన్నల సేవలో పాలకవర్గం నిమగ్నమవ్వాలి



నవతెలంగాణ-ఖానాపూర్

రైతన్నల సేవలో పాలకవర్గం నిమగ్నం అవ్వాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం నిర్వహించిన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి పెద్దపీట వేయాలని సూచించారు. ఇందులో నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, అధికారులు, జిల్లా ఆర్టీఐ సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, నూతన ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూమన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి



నవతెలంగాణ-నార్నూర్

మండలం మహారాష్ట్ర సరిహద్దులో ఉన్నందున ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం సాయంత్రం నార్నూర్ గాదిగూడ పోలీస్ స్టేషన్లను సందర్శించి సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. మొదటగా పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ పరిశుభ్రతను కలిగి ఉండాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా విధులను నిర్వర్తించాలన్నారు. రిసెప్షన్ సెంటర్లను వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదుదారు అభ్యర్థిని స్వీకరించి సత్వర పరిష్కారం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి న్యాయం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పండించడం సేవించడం వ్యాపారం చేయడం నేరంగా పరిగణించబడుతుందని ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి చేకూరాదనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉట్నూరు ఏఎస్పీ కాజల్, నార్నూర్ సీఐ రహీం పాషా, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



నవతెలంగాణ-నేరడిగొండ

బాల్య వివాహం జరుగుతుండగా అధికారులు అడ్డుకున్నారు. మండలంలోని బొందిడి గ్రామంలో బాల్య వివాహం జరుగుతుందని అధికారులకు సమాచారం రావడంతో అధికారులు వెళ్లి అడ్డుకొని కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బొందిడి గ్రామంలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతున్న 17 సంవత్సరాల అమ్మాయికి పెళ్లి నిశ్చయించారని తెలుసుకున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్ వారి సహకారంతో గ్రామానికి వెళ్లి బాల్య వివాహం అడ్డుకున్నారు. అదేవిధంగా గ్రామస్తులకి చైల్డ్ మ్యారేజ్ ప్రొబిషన్ ఆక్ట్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కోఆర్డినేటర్ సతీష్, పిఓఐసి స్వామి, సోషల్ వర్కర్ రవికాంత్, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

20 క్వింటాళ్ల రాయితీ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-ఉట్నూర్

అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రాయితీ బియ్యాన్ని స్వాధినం చేసుకున్నట్టు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా సమాచారం మేరకు ఒక వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 20 క్వింటాళ్ల రాయితీ బియ్యం లభ్యమైంది. బియ్యం రవాణ చేస్తున్న నల్లన్న కిష్టయ్య, ఠాకూర్ అరుణ్‌సింగ్, ఠాకూర్ ధారాసింగ్, గ్యాన్‌సింగ్‌లను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ అక్రమ రవాణా చేస్తున్న దళారులపై ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడిందని తెలిపారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-ఉట్నూర్

మండల కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్ష కోసం నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ ఆశన్న తెలిపారు. గురువారం ఎంఈఓ మాట్లాడుతూ పూలాజి బాబా స్కూల్ ఏ, బి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాల నాలుగు పరీక్ష కేంద్రాలను పరిశీలించి, సంబంధిత అధికారులను పరీక్ష ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సీఎస్, డీఈఓ, సిబ్బందిలు 60 మంది, విద్యార్థులు 880 మంది పరీక్ష రాయ నున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్ద గంట ముందే చేరుకోవాలన్నారు. ఈ ఏర్పాటులలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల హెడ్ మాస్టర్ జాదవ్ రమేష్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాల నుండి విద్యార్థి అదృశ్యం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఓ విద్యార్థి పాఠశాల నుండి అదశ్యమైన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ వివరాల మేరకు.. బేల మండలం గణేష్ పూర్‌కు చెందిన మడవి లక్ష్మణ్ కుమారుడు రాకేష్ పట్టణంలో హాస్టల్‌లో ఉంటూ గోపాలకృష్ణ విద్యా మందిర్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. అయితే పాఠశాల నుండి గురువారం ఇంటర్ వెల్‌లో వెళ్ళిపోయాడు. తిరిగి పాఠశాలకు రాలేదు అటు ఇంటికి వెళ్ళలేదు. హాస్టల్‌లో కనిపించలేదు. పాఠశాల ప్రిన్సిపాల్ మాధవ్ రావ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

22, 23న తాగునీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

దిలావర్పూర్ మండలంలోని మిషన్ భగీరథ 130 ఎంఎల్‌డీ మాడేగాం నీటి శుద్ధీకరణ కేంద్రం నిర్వహణలో భాగంగా ఈ నెల 22, 23వ తేదీల్లో నీటి సరఫరా ఉండదని అధికారి రాఘువేంద్ర రాజు తెలిపారు. నిర్మల్ మున్సిపాలిటీలోని 42 వార్డుల్లో, నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్పూర్, సారంగాపూర్, మామడ, నర్సాపూర్ (జి), నిర్మల్ రూరల్ మండలాల్లో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఇంటర్ పరీక్ష కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని గురువారం ఇంటర్ మాధ్యమిక జిల్లా విద్యా అధికారి జాదవ్ గణేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చివరి రోజు విద్యార్థులు ఇంటర్ కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని అన్ని గదులలో తిరుగుతూ పాఠశాల అవరణని పరిశీలించారు. జిల్లాలో ఈసారి ఎక్కడ కూడా మాస్ కాపియింగ్ జరగలేదని, పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

మామడ మండలం పోన్కల్ గ్రామానికి చెందిన గడ్డుంద నర్సయ్య ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. లక్షా 50 వేల ఎల్ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గురువారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఇందులో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగు లింగన్న, కాలగిరి గంగారెడ్డి, కట్కం సుదర్శన్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా సీఎం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

ఎస్సీ వర్గీకరణ బిల్లులో మాల ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించడాన్ని నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని మాల కులాలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించడం దారుణమన్నారు. వెంటనే వెనక్కి తీసుకొని ఎస్సీల రిజర్వేషన్ 18 శాతానికి పెంచి వర్గీకరణ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కె వెంకటస్వామి, బొడ్డు లక్ష్మణ్, పులి అశోక్, అలుగు గంగాధర్, మాదస్తు భూమేష్, కిరణ్, గంగాధర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పాఠశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలోని వింధ్యా పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రోత్సాక బహుమతులు అందజేశారు. దీనికి మాజీ జెడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దశరథ రాజేశ్వర్, నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, శంకర్, నరేష్, చంద్రగౌడ్, పద్మనాభగౌడ్, గంగాధర్, కరస్పాండెంట్ ఆకుల రమేష్, ప్రిన్సిపాల్ కె.నవీన్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మల్టీ పర్పస్ ఆత్మహత్య

నవతెలంగాణ-తాంసి

మద్యానికి బానిసై వ్యక్తి కప్పర్ల గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ సలిగంటి రాజలింగం(50) ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం పురుగులమందు తాగి అపస్మార స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు 108లో రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య దేవత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాధిక తెలిపారు.

స్పెషలిస్ట్ పోస్టుల భర్తీకి వాక్‌ఇన్

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లోని స్పెషలిస్ట్ టీచింగ్ స్టాఫ్ పోస్టులను భర్తీ చేయుటకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని మెడికల్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతి ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లోని టీచింగ్ స్టాఫ్ ఫ్యాకల్టీలను, కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన వైద్యుల నుంచి ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఈ పోస్టులకు ఎంబీబీఎస్, ఎండీ, ఎంఎస్, డిఎన్‌బి విద్యార్హతలు ఉండాలని కోరారు. ఇతర వివరాలు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జీఎంసీనిర్మల్.ఇన్ వెబ్‌సైట్‌లో పొందు పర్చామన్నారు. అర్హులైన వైద్య అభ్యర్థులు ఈనెల 25 మంగళవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందన్నారు. అర్హులైన వైద్య అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండలంలోని పునగూడ గ్రామానికి చెందిన నిరుపేద, వికలాంగుడు పెందోర్ ఇంద్రబాన్ కుటుంనికి కొట్నాక్ విజయ్ అన్న సైన్యం నాయకులు విజయ్ ఆర్థిక సాయం అందించారు. ఆపదలో ఉన్న విషయం తెలుసుకుని రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు. ఇందులో స్థానిక నాయకులు సంతోశ్, యశ్వంతరావు, లచ్చు, రమేష్, గంగారాం, బీంరావు, జుగ్నక దేవరావు, కిషన్ పాల్గొన్నారు.